# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

## ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-313106

## BORE WELLS



★S.V.BORE WELLS: 6/6 Drilling 1800 Feet 4/5 Drlling 1000 Feet Reasonable rates Hieet High Power Rig Rebore Flushing. 9666 666 886, 9963 0011 52. NT-320364

## PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-320738

## TOURS & TRAVELS



★మహాదేవ టూర్స్: గంగాసాగర్: 10/01 రూ. 19,000/- 7 డే॥; కాశీ యాత్ర: 08/02 రూ. 13,500/- 7 డే॥, కాశీలో 9 రాత్రులు; 28/03 నేపాల్ ముక్తినాథ్: 7 డే॥ రూ. 33,000/-; 5 జ్యోతిర్లింగాల యాత్ర: 20/01 రూ. 18,500/- 7 డే॥; రాజస్థాన్ టూర్: 06/03 రూ. 26,500/- 7 డే॥; చార్‌ధాం: 12/05 రూ. 40,000/- 14 డే॥; ద్వాదశ ధామముల యాత్ర: 12/05 రూ. 44,000/- 18 డే॥. సంప్ర: 9908844377. NT-320437

★మహాదేవ టూర్స్: కాశీ యాత్ర: 18/01 రూ. 9,000/- ముక్తినాథ్: 12 రో॥ 28/03, 25/04 రూ. 33,000/-; చార్‌ధాం: 14 రో॥ 12/05, 23/05 రూ. 40,000/- @ 8019921312. NT-320445

## BUSINESS OFFER

★పెట్టుబడిదారులకు సువర్ణావకాశం: మా NC ప్రాఫిట్ స్టోర్‌లో రోజుకు 1,000/- నుండి 1,00,000/- వరకు పెట్టుబడికి సెక్యూరిటీ క్రింద ల్యాండ్ రిజిస్టర్ చేసి ఇవ్వబడును మరియు ప్రతిరోజూ ఆదాయం. ఆఫర్ 100 మందికే. Ph: 9491028222, 9491029222. NT-320745

## GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-320735


★తెలంగాణ గోల్డ్ బయ్యర్స్: తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని విడిపించాలని అనుకుంటున్నారా? మీ బంగారాన్ని అమ్మాలని అనుకుంటున్నారా? తక్షణమే నగదు. సంప్ర: Ph: 9717988253. NT-320726

★CYAN GOLD తాకట్టులో ఉన్న బంగారాన్ని మేము విడిపించి, గ్రాముకు 5,000/- లోన్ ఇవ్వబడును లేదా అదేరోజు ఆన్‌లైన్ మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9700047444. NT-314408

## GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. Ph: 9948912768. NT-320921

## PLOT FOR SALE



★రాజా రాయ్ మ్యాంగో రిసార్ట్: ముంబై హైవే కంకోల్ Woxen యూనివర్సిటీకి దగ్గర్లో 12 ఎకరాల మ్యాంగో రిసార్ట్‌లో సెంటు 3 లక్షల 60 వేలు. 9492251448. NT-314405

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320359

★మల్లన్న సాగర్ తిప్పారం గ్రామం వద్ద 2 గుంటలు ఫాంల్యాండ్ అమ్మకమునకు కలదు. Per Sq.yd. @ 2,199/-. JBS నుండి 65 కి.మీ. Ph: 9392814569 / 7671834569. NT-320331

★4 లక్షలకే 121 చ॥గ॥ 1 గుంట ఫామ్ ల్యాండ్ ప్లాట్. శ్రీగంధం, ఎర్రచందనం, కొబ్బరి & మామిడి చెట్ల పెంపకం. 12 సం॥ Free Maintenance. యాదాద్రి టెంపుల్ @ బచ్చన్నపేట్. 9010155585 / 9703955585. NT-320919

★ఈస్ట్ హైదరాబాద్, ఘట్‌కేసర్‌కు దగ్గరలో కొండమడుగు వద్ద Weekend Homes, 7 లక్షలకే Open Plot. Ph: 9676761236. NT-314466

## EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000 రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, 10,000 రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥ 7780483434. NT-314462

## HMDA PLOTS

★HMDA & TS RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు @ విజయవాడ హైవే G Square Epitone ప్రక్కన, 40 ఎకరాల మెగా వెంచర్ LP.No. 000163/LO/PLG/ HMDA/ 2019. ఆల్ డెవలప్‌మెంట్స్ స్పాట్ రిజి. చ॥గ॥కు 16,000/-. Ph: 9989032598 / 9885892222. NT-3267

## HMDA APPROVED

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA, యాదాద్రి వంగపల్లిలో DTCP, Resorts సౌకర్యంతో Open Plots, స్పెషల్ డిస్కౌంట్, స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8464919899. NT-320549

## CLEARANCE SALE

★Rs. 5,499/- only, Rayagiri, just 5 Km. Warangal Highway, just 2 Km. DTCP limited Plots from Rs. 3,200/- Sadasivapet, Shadnagar HMDA avble (EMI). 9666703666. NT-320370

## LAND FOR SALE

★2, 10 గుంటలు, 1/2 ఎ, 1 ఎకరం, కందుకూరు ఫార్మాసిటీ 200 ఫీట్ల రోడ్‌కు 2nd బిట్, Amazon, 300 ఎకరాల Govt. మెడికల్ కాలేజీ, రెసిడెన్షియల్ లేఔట్ దగ్గర 10 లక్షలకే గుంట. 9502929551. NT-320784

## వీకెండ్ కాటేజ్

★మీకు 1 గంటకు 500/- ఆదాయం వచ్చేలా సరికొత్త ఆఫర్: 12 లక్షలలో 120 గజాలలో సింగిల్ బెడ్ రూమ్‌తో వీకెండ్ కాటేజ్ నియర్ యాదగిరిగుట్ట. 6309771255. NT-320362

## HOUSE FOR SALE



★House for Sale: 130 Sq.yds. (G+1 with Car Parking), 6 years Old Construction, South Facing, 9-9-195/1, Reddy Colony, Opp. D-Mart, Champapet, Saidabad, Hyderabad. Ground Floor Single Bedroom + Parking, 1st Floor Double Bedroom. Contact: 9849262979, 6281337434. NT-320769

## WANTED




★సెక్యూరిటీ గార్డ్స్ M/F, ASO, X ఆర్మీ హౌస్‌కీపింగ్, సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్. జీతం: 15-35 వేలు, 8 గంటలు, 12 గంటలు. Qly: 0-డిగ్రీ. రూమ్+మీల్స్ ఫ్రీ. ఆల్ ఏరియా. Ph: 9989537007. NT-320438

★ప్రముఖ కార్పొరేట్ రియల్ ఎస్టేట్‌లో పని చేయుటకు Well Experience Telecallers, మార్కెటింగ్ టీమ్స్, టీమ్ లీడర్స్, మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. జీతం: 20K to 1 Lakh. Office: Nagole. 9010155585 / 9703955585. NT-320920

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830. NT-314460

★స్టార్ హెల్త్ కంపెనీకి Insurance ఏజెంట్స్ కావలెను. No Exam for L.I.C. ఏజెంట్స్ కమీషన్/ఇన్సెంటివ్స్, విదేశీ ప్రయాణాలు, జీవితకాలం ఆదాయం. పార్ట్ టైం జాబ్. 9247799830 మేనేజర్. NT-313153

★Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd. నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. Ph: 9441015605. NT-314467

★Wanted Security Supervisor and Security Staff and Vallet Parking Driver to work for Shopping Malls in Rakshana Security Force Private Limited Company in Shankerpally. 12 hrs. Duty. Cont: 8500199996, 9866949219. NT-320925

## సెక్యూరిటీ గార్డులు కావలెను

★రక్షణ సెక్యూరిటీస్: షాద్‌నగర్ షాపింగ్ కాంప్లెక్స్‌లయందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. షాద్‌నగర్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. Ph: 8500199996. NT-320915

**Urgently Required**
Delivery Boys / Bikers in Hyderabad
Full / Part Time
Salary : Up to 25,000/- to 35,000/-
040-45206109

**WANTED LEASE/RENT**
FOR VARUN MOTORS SHOWROOM
Requires 3000 Sft. Commercial Space at Ground Floor for Long Lease/Rent, Facing Main Road in Manikonda Area.
Ph: 97035 14545

## CHANGE OF NAME

★I, BADEPALLI BHARATHI. Changed My Name to BADEPALLI SWATHI vide Affidavit Dated 10-11-2023 sworn before Notary K.Hari Babu, Hyd. NT-37771

★I, IQBATUNNISA, W/o. Mohammed Manzoor Hussain, H.No: 1-4-550/ 26/A/1, Gulshan Nagar, Bholakpur, Musheerabad, Hyderabad-500 020, have Changed My Name as IQBALUNNISA. NT-95707

★OBADAH BIN OTHMAN, R/o. 23-2-307, Moghalpura, CIB Quarters, Charminar, Hyderabad, T.S., Pin Code: 500 002. Changed My Name as OBADAH BIN OTHMAN BASAHAM, S/o. Othman Bin Abdullah Bin Sayeed Basaham. NT-Rajesh

## LOST

★I, T.MAHENDRANATH, S/o. T.Venkatesham. Lost My Original Passport bearing No. F6469708. If found, please Contact Ph: 8886922228. NT-313118

★P BALARAJU, S/o. Late Sri P Murlaiah, R/o. Plot No. 6, SCB No. 5-5-037, Padmaja Colony, Kakaguda, Karkhana, Trimulgherry, Secunderabad-015. Lost My Original Documents bearing No. 2134/1990 in transit at Karkhana. If anyone found, please Contact No. 8367349364. NT-313119

★I, SREEHARI NANU, S/o. N.Krishna Reddy, R/o. Block "B"-207, Jains Carlaton Creek, Lanco Hills Road, Kajaguda, Hyderabad, Manikonda (Jagir), K.V. Rangareddy, Telangana-500 089, have Lost Original Passport No. Z3717959, while travelling from My Residence. Anyone finds, please Call: 9949922955. NT-320447

★I, MERLYN ANGELA JOSES, W/o. Terah Ronald Abidan Joses, R/o. H.No. 3-2-77/1, Hyderguda, Rajendra Nagar, R.R. Dt., T.S. I Lost My Original SSC Long Memo. CANDIDATE Merlyn, D/o. John Bearing, Roll No. 2034771, June 2008 through Rosary Convent HS Gunfoundry, Hyderabad, while travelling from Yashoda Hospital to Somajiguda. If anybody found, pls. Cont: 9347324787. NT-320447

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9182777819
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205


హైదరాబాద్ బిర్యానీలా..

# అభివృద్ధి ఘుమఘుమలు

- ట్విట్టర్‌లో హైదరాబాద్ అభివృద్ధిపై వీడియో ట్రెండింగ్
- బిర్యానీని రుచిగా వండినట్లుగా.. తొమ్మిదిన్నరేండ్లలో నగరాన్ని అభివృద్ధి చేశారంటూ వీడియోలతో పోస్టింగ్




హైదరాబాద్ అభివృద్ధిపై అనూజ్ ట్విట్టర్‌లో చేసిన పోస్టు



అనూజ్ గుర్‌వారా, హైదరాబాదీ

సిటీబ్యూరో, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): బిర్యానీ అంటే హైదరాబాద్.. హైదరాబాద్ అంటే బిర్యానీ.. భారతదేశంలోనే కాదు.. ప్రపంచ దేశాల్లో సైతం హైదరాబాద్ బిర్యానీ రుచి చూడని వారుండరు.. అలాంటి హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధిని, పరిస్థితులను, మనుషుల జీవనశైలిని బిర్యానీ వంటకంతో పోల్చుతూ చాలా చక్కగా ఒక హైదరాబాదీ ట్విట్టర్‌లో పోస్టు చేసిన వీడియో వైరల్‌గా మారింది. అత్యంత రుచికరమైన బిర్యానీ ఎలా తయారవుతుంది.. అది ఎలా నోరూరించేలా చేస్తుంది.. చాలా వివరంగా చేసిన ఈ వీడియో హైదరాబాద్ గొప్పతనాన్ని చాటి చెబుతోంది. హైదరాబాద్‌లో పుట్టకపోయినా... ఎక్కడెక్కడి నుంచో వచ్చే వారంతా ఇక్కడికి వచ్చిన తర్వాత హైదరాబాదీగా మారిపోతున్న క్రమాన్ని వివరించిన తీరుపై ప్రశంసలు కురిపించారు. ఎంతో గొప్పతనం నిండి ఉన్న హైదరాబాదీయులుగా ఉన్న వారందరూ నవంబర్ 30న ఓటు వేద్దామంటూ.. అనూజ్ గుర్‌వారా ఒక వీడియోను ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఆ వీడియోను 24 గంటల వ్యవధిలోనే 3.60లక్షల మంది వీక్షించారు. హిందీలో ఉన్న ఆ వీడియో పూర్తి సారాంశం ఇలా ఉంది.

'హైదరాబాదీ బిర్యానీ ఎట్లా తయారవుతదో తెలుసా.. నేను చెబుతున్నాను. ఈ వీడియో కొంచెం పెద్దగా ఉంటుంది. మనసు పెట్టి వినండి. ఒక డెకిసాలో బియ్యం, మటన్, మసాలా, ఉల్లిపాయలు, నెయ్యి పదార్థాలను పొర పొరలుగా వేస్తారు. ఆ తర్వాత డక్కన్‌తో మూసి.. దానిపై గోధుమ పిండితో వేడి గాలి బయటకు రాకుండా చుట్టేసి, మూతపైన, కింద ఎర్రని నిప్పులతో వేడి చేస్తారు. నిప్పులపై ఉడికిస్తున్న సమయంలో అందులో వేసిన బియ్యం, మటన్, మసాలా, ఉల్లిపాయలు, నెయ్యి పదార్థాలన్నీ ఒకదానితో ఒకటి కలిసి అద్భుతమైన వాసతో కూడిన బిర్యానీ రెడీ అయిపోతుంది. ఒక్కసారి మూత తెరిస్తే బిర్యానీ ఘుమఘుమలు వావ్.. అనేలా చేస్తాయి. ఇదే మాదిరిగా మన హైదరాబాద్ నగరం ఎలాంటి దంటే... బిర్యానీ మాదిరిగా ఉంటుంది. ఈ నగరం అన్ని కలగలిసిన డిష్ లాంటింది. హైదరాబాద్‌కు కొత్తగా ఎంతో మంది వస్తుంటారు. పాత వారితో కలిసి పోతుంటారు. ఇలా వచ్చే వారంతా ఒక్కొక్కరూ ఒక్కొక్క ఇంగ్రీడియెంట్స్‌గా కలిసిపోయి నగరంలో హాయిగా జీవిస్తూ ఉంటారు. ఈ నగరం యొక్క హృదయం చాలా పెద్దది. పురాతన కాలం నుంచే ఈ నగరం ఎందరికో నీడనిస్తూ అక్కున చేర్చుకుంటుంది. ప్రతి ఒక్కరికీ ఇక్కడ చోటు ఉంటుంది. ఎక్కడి నుంచి వచ్చిన వారైనా సరే.. హైదరాబాదీగా సెటిలైపోతారు. నీవు ఇక్కడ ఎలాంటి దుస్తులు ధరిస్తావో ధరించు.. నీవు ఏం తినాలనుకుంటున్నా తిను.. నీకు దేనిపై విశ్వాసం ఉంటే దానిని నమ్ముకోవచ్చు.. మీ కల్చర్, రీతి, రివాజ్, జాతి, ధర్మం, భాష... ఇలా అన్నింటిపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. కానీ, ఒకే కండిషన్.. మనమంతా ఒక్కటిగా కలిసిమెలిసి ఉండాలి. కలిసి పండుగలు చేసుకోవాలి. కలిసి పనిచేసుకోవాలి. అవసరమైతే కలిసి కొట్లాడాలి. ఎప్పుడైతే వర్షా కాలంలో రోడ్లపై సమస్యలు వస్తాయో.. అప్పుడు మనమంతా కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి. హైదరాబాద్‌లో అభివృద్ధి చాలా అద్భుతంగా జరుగుతోంది. ఈ నగరంలో ఎంతో ప్రశాంతమైన జీవన శైలిని గడుపుతున్న మనం.. దాన్ని కాపాడుకోవడానికి మనమంతా నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో పాల్గొని నగర పౌరుడిగా ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి. దయచేసి ఓటు వేయండి.. మనం హైదరాబాదీయులం.. తెలంగాణ వాళ్లం.. మనమంతా బిర్యానీ మాదిరి. వేర్వేరుగా ఉండిపోకుండా ఎల్లప్పుడూ కలిసి కట్టుగా ఉండాలి. ఓటు మాత్రం తప్పకుండా వేద్దాం'.. అంటూ అనూజ్ గుర్‌వారా హైదరాబాద్ నగరం ప్రత్యేకతలపై రూపొందించిన 3 నిమిషాల వీడియో లక్షలాది మంది నెటిజన్లను ఆకట్టుకుంది.

ఇలా ఒక్కరే కాదు.. వేలాది మంది నెటిజన్లు ట్విట్టర్‌లో హైదరాబాద్ నగరంపై రకరకాల రూపాల్లో పోస్టులను చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఉన్నత విద్యావంతులు, సంపన్నులు, ప్రముఖులు ఎక్కువగా ట్విట్టర్ ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తుంటారు. కొందరు సాఫ్ట్‌వేర్ నిపుణులు, వ్యాపారవేత్తలు సొంతంగా డ్రోన్ కెమెరాలను వినియోగించి హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధిపై చేసిన వీడియోలు వైరల్‌గా మారాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన అభివృద్ధి పనులపై నిపుణులు పలు వీడియోలను రూపొందించి పోస్టు చేశారు. ప్రత్యక్షంగా హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధిని చూడని వారికి ట్విట్టర్‌లో పోస్టు చేసిన వీడియోలు దేశ, విదేశాలకు చెందిన వారు ఎంతో ఆసక్తిగా చూస్తూ, నగరం చాలా అభివృద్ధి చెందుతోందని, ప్రభుత్వం మౌలిక వసతులను కల్పిస్తోందంటూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.